# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 15-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:108 పేజీలు:6 వెల: రూ.1/-


**చురక**

భద్రతా వలయంలో
పార్లమెంటు భవనం
అయినా ఏలా ప్రవేశించే
అలజడి శ్రుతి పవనం.

ప్రజాస్వామ్య దుర్గానికి
ప్రమాదపు చర్య ఏది
కారణాలు ఏవైనా
క్షంతవ్యం కాదు అది

-వేల్పుల నారాయణ
9440433475

**తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ప్రసాద్ కుమార్‌తో సాకారం : సాయి చౌదరి**



హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర నూతన స్పీకర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్ కుమార్‌ను వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి స్పీకర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి చౌదరి మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యోధుడిలా పోరాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయానందించారని ప్రశంసించారు. నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంతో నెరవేరుతాయి అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి చైర్మన్ అన్నారు.

## మీడియా ఆధారాలతో వార్తలు ఇస్తే..తప్పులను సరిదిద్దుకుంటాం -సీఎం రేవంత్ రెడ్డి

-కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించబోము
-శాసనసభ భవనాలను సమర్థంగా వాడుకుంటాము
-బీఆర్ఎస్ ప్రభుత్వం 12, 14 గంటలకు మించి విద్యుత్ ఇవ్వలేదు
-శుక్రవారం శాసనసభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం
-మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 14:ప్రభుత్వంలోని లోటుపాట్లను, ఇతర సామాజిక సమస్యలపై ఆధారలతో మీడియా వార్తలు రూపంలో ఇచ్చినట్లయితే తాము తప్పులను సరిదిద్దుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
సీఎం మీడియాతో నేడు చిట్ చాట్ చేస్తూ.. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని ఖాళీ స్థలాన్ని అవసరాల కోసం వినియోగించుకుంటామని తెలిపారు. ప్రజాభవన్ లో ఉన్న ఆఫీసు కార్యాలయాన్ని ఉపయోగిం చుకుం టానని పేర్కొన్నారు.. . మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ )లోని ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకుంటామని తెలిపారు. రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో ఉపయోగకరంగా ఉండదని, మరో రూట్‌లో మెట్రో ప్లాన్ చేస్తామని సీఎం వెల్లడించారు.కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మిం చబోమని, .. శాసన సభ భవనాలను సమర్థంగా వాడుకుంటామని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ను కేవలం 12, 13 గంటలకు మించి ఇవ్వలేదు అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శ్వేత పత్రాలు సహా అన్ని అంశాలపై అందరితో చర్చించి సమయం వచ్చినప్పుడు విడుదల చేస్తామని వెల్లడించారు. రేపు బీఏసీ సమావేశం ఉంటుందని, శాసన సభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదు అని తేల్చేశారు..
అధికారుల నియామకంలో పైరవీలు ఉండవని చెప్పారు. సీపీలు ఎవరు కూడా పోస్టింగ్ ల కోసం తనను అడగలేదు అని తెలిపారు. అధికారుల హంటింగ్ ఉండదని, అయితే అధికారుల బదిలీలు ఉంటాయి కానీ వెంటపడం అని సీఎం పేర్కొన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ భవనాలు కలిసి ఉండాలి అనేది మా ఆలోచన అని, .. జూబ్లీహాల్ కి మరిన్ని హంగులు దిద్దుతామని తెలిపారు..

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పదవీ భాద్యతలు



హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ రాష్ట్ర బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఉప ఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పదవీ భాద్యతలు స్వీకరించారు.

## రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టీ. శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పదవీ బాధ్యతలు



హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టీ., శాసన సభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు

## రాష్ట్ర సమాచార, రెవిన్యూ, శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి పదవీ భాధ్యతలు



హైదరాబాద్, డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); :: రాష్ట్ర సమాచార, రెవిన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలు నాయక్, ఆది శ్రీనివాస్, యశస్వినీ రెడ్డి తోపాటు పలువురు సీనియర్ నాయకులు రేణుకా చౌదరి, రామసహాయం సురేందర్ రెడ్డి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కె. అశోక్ రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జేడీ లు జగన్, శ్రీనివాస్, వెంకట రమణ, డీడీ లు మధు సూధన్, హాష్మి, రాజా రెడ్డి, సీఐఈ రాధా కిషన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

### భువనగిరిలో స్పోర్ట్ కాంప్లెక్స్ కు 10 ఎకరాల భూమి

భువనగిరి జిల్లా రాయగిరి లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి పది ఎకరాల భూమిని కేటాయిస్తూ తన మొదటి ఫైల్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతకం చేశారు. రూ. 9 .50 కోట్ల విలువ గల ఈ పదెకరాల స్థలాన్ని మల్టి పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి చేపట్టేందుకు యువజన, క్రీడల శాఖ కు కేటాయించారు.

### 33 జిల్లాల డీపీఆర్ఓ లకు అధునాతన కెమెరాలు

రాష్ట్రంలోని 33 జిల్లాల డీపీఆర్ఓ లకు అధునాతన కెమెరాలు అందచేసే సమాచార, పౌర సంబంధాల శాఖ కు చెందిన ఫైల్ పై మంత్రి పొంగులేటి సంతకం చేశారు. గృహ నిర్మాణ శాఖ కు చెందిన పలు పరిపాలనా సంబంధిత ఫైళ్లపై సంతకం చేశారు.

## కరాచీ బేకరీలో ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

### -గాయపడ్డ 15 మంది కార్మికులకు మెరుగైన వైద్య చికిత్సలకు ఆదేశం

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజేంద్రనగర్ లోని కరాచీ బేకరీ గోడౌన్‌లో జరిగిన అగ్ని ప్రమాద సంఘటనపై సీఎం రేవంత్ రెడ్డిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ 15 మంది కార్మికులకు మెరుగైన వైద్య చికిత్సలు అందచేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. గాయపడ్డ వారిలో ఎక్కువగా ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన కార్మికులు ఉన్నారని సీఎంకు అధికారులు తెలియజేశారు. గాయపడ్డ వారిలో 8 మందిని కంచన్ బాగ్ డీఆర్డీఓ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సదుపాయాలు అందచేయాలని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.కాగా.. రాజేంద్రనగర్‌లోని కరాచీ బేకరీలో సిలిండర్ పేలింది. కరాచీ బేకరీ క్యాంటీన్లో ఒక్కసారిగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. దాదాపు 15 మందికి గాయాలవగా.. పలువురి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. తీవ్రంగా గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రమాదం తర్వాత సిబ్బంది, యాజమాన్యం ఎవరికి అందుబాటులో లేకుండా పోయారు. గుట్టుచప్పుడు కాకుండ బాధితులను సిబ్బంది ఆస్పత్రికి తరలించిన.. నిర్వాహకులు కిచెన్‌తో పాటు గోదాంకు తాళం వేసుకొని వెళ్లిపోయారు.

## పార్లమెంట్‌లో విపక్షాల రగడ -15 మంది సభ్యుల సస్పెండ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: పార్లమెంట్లో అనుచితంగా ప్రవర్తించినందుకు 15 మంది ఎంపీలు సస్పెన్షన్‌కి గురయ్యారు. సస్పెండ్ అయిన వారిలో ఒక రాజ్యసభ ఎంపీతో పాటు 14 మంది లోక్‌సభ ఎంపీలు ఉన్నారు. సస్పెండ్ అయిన సభ్యుల్లో మాణికం ఠాగూర్, కనిమొళి, పీఆర్ నటరాజన్, వీకే శ్రీకాంతం, బేణి బహన్, కే సుబ్రమణ్యం, ఎస్ఆర్ ప్రతిబన్, ఎస్ వెంకటేషన్, మహ్మద్ జావేద్ ఉన్నారు. ఎంపీల్లో 9 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నారు. సీపీఎంకు చెందిన ఇద్దరు, డీఎంకేకి చెందిన ఇద్దరు, సీపీఐ నుంచి ఒక ఎంపీ ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ రాజ్యసభ నుంచి సస్పెండ్ అయ్యారు. వారిని శీతాకాల సమావేశాలు పూర్తయ్యే వరకు సభ నుంచి సస్పెండ్ చేశారు.తొలుత ఐదుగుర్ని సస్పెండ్ చేయగా.. ఆ తర్వాత మరో 9 మందిపై వేటు పడింది. మొదట సస్పన్షన్‌కు గురైన వారిలో ప్రతాపన్, హిబీ ఈడన్, జోతి మణి, రమ్యా హరిదాస్, డీన్ కురియాకోస్ ఉన్నారు. సభాపతి ఆదేశాలను పూర్తిగా ఉల్లంఘించారనే కారణంగానే వీరిపై చర్యలు తీసుకొన్నట్లు తెలుస్తోంది. "టీఎన్ ప్రతాపన్, హిబీ ఈడన్, జోతిమణి, రమ్యా హరిదాస్, డీన్ కురియకోస్‌లు సభాపతి ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రవర్తించిన తీరును తీవ్రంగా పరిగణిస్తూ ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నాం" అని తొలుత పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషీ సభలో పేర్కొన్నారు. తీర్మానం అధారంగా మొత్తం 14 మంది లోక్ సభ సభ్యులను సస్పెండ్ చేశారు. అంతకు ముందు రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఓబ్రియన్ కూడా సస్పెండ్ అయ్యారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు ప్రమాణం చేసిన బీజేపీ ఎమ్మెల్యేలు

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ముందు ప్రమాణం చేయమని ముందే చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామని గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాలకు రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యేలందరూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు ప్రమాణం చేశామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలతో అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల పాలు చేసి వెళ్ళిపోయారన్నారు. ఇచ్చిన గ్యారెనీటీలను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అమలు చేస్తుందని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలకు నిధులు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుంచి తెస్తారా? లేక ఇటలీ నుంచి తెస్తారా...? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.. ఆ పార్టీపై తమ యుద్ధం మొదలైందని రాజసింగ్ పేర్కొన్నారు.అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీల అమలు జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడతామని వ్యాఖ్యానించారు. మహేశ్వర్ రెడ్డి ప్రగతి భవన్‌ను స్టడీ సర్కిల్‌గా మారుస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. రైతు బంధులో కోత విదించడం సరైంది కాదన్నారు.

## నేడు కెసిఆర్ హాస్పటల్ నుంచి డిశ్చార్జ్..

హైదరాబాద్, డిసెంబర్ 14: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కానున్నారు. తుంటి ఎముక విరగడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయనకు సర్జరీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రేపు ఆయన్ని వైద్యులు ఇంటికి పంపించనున్నారు. ఆపై ఆయన నేరుగా బంజారాహిల్స్ నందినినగర్‌లోని తన పాత నివాసానికి వెళ్తారని భావిస్తున్నారు.
తెలంగాణ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రగతి భవన్ నుంచి నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు షిఫ్ట్ అయ్యారాయన. ఈ క్రమంలో గత గురువారం రాత్రి బాత్రూంలో జారి కిందపడడంతో తుంటి ఎముక రెండుచోట్ల విరిగింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన నగరంలోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించారు

## పార్లమెంట్ భద్రతా నిబంధనల్లో మార్పులు.. ప్రవేశాలపై కఠిన ఆంక్షలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 14: భారత పార్లమెంట్‌లో మరోసారి భారీ భద్రతాలోపం బయటపడిన విషయం తెలిసిందే. శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జీరో అవర్‌లో ఇద్దరు ఆగంతకులు లోక్‌సభ (లోకి ప్రవేశించి హంగామా సృష్టించారు. కలర్ స్మోక్ వదిలి ఎంపీలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటనతో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ మేరకు పార్లమెంట్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. కఠిన ఆంక్షలను అమల్లోకి తీసుకొచ్చింది.
పార్లమెంట్ భవనంలోకి ప్రవేశాలపై పలు ఆంక్షలు అమల్లోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక ఎంట్రీని నిర్ణయించారు. ఎంపీలు ప్రవేశించే మార్గం గుండా ఇతరుల ప్రవేశంపై నిషేధం విధించారు. వీఐపీలు, ప్రెస్, సిబ్బంది కూడా ఇకపై వేర్వేరు గేట్ల ద్వారా లోపలికి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. విజిటర్స్ ఎంట్రీపై కూడా కఠిన ఆంక్షలు అమల్లోకి తీసుకురానున్నారు.
నిన్నటి ఘటనతో ప్రస్తుతం పార్లమెంట్ సముదాయానికి సందరర్శకులు రాకుండా ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ఈ నిషేధం కొనసాగుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు.
ఇందు కు అనుగుణంగా పార్లమెంట్ కాంప్లెక్స్‌లోకి సందర్శకుల అనుమతులను తక్షణం రద్దు చేశారు. పార్లమెంట్‌లోకి సందర్శకులు రావడాన్ని అనుమతిస్తే.. ఇక నుంచి వారు పాత గేటు నుంచి లోపలికి ప్రవేశించలేరు. విజిటర్స్‌కు నాలుగో గేటు నుంచి పార్లమెంట్ హౌస్‌లోకి ప్రవేశించేలా కొత్త నియమాలు తీసుకువచ్చారు.
ఇక గ్యాలరీ నుంచి లోక్‌సభ చాంబర్‌లోకి దూకకుండా ఉండేందుకు అక్కడ గాజు గ్లాసులతో కప్పేసే ఏర్పాట్లు చేస్తున్నారు. అంతే కాకుండా పార్లమెంట్‌లో విమానాశ్ర యాల్లో వాడే బాడీ స్కాన్ మిషన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. భద్రతా సిబ్బంది సంఖ్యను కూడా పెంచేలా నిర్ణయించారు. భవిష్యత్‌లో మళ్లీ ఎవరూ ఇలాంటి భద్రతా ఉల్లంఘనలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## గ్రామీణాభివృద్ధి మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క పదవీ భాధ్యతలు



హైదరాబాద్, డిసెంబర్ 14 (ఎక్స్‌ప్రెస్ న్యూస్ ): రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా సంక్షే మ శాఖ మంత్రిగా

శ్రీమతి అన సూయ సీతక్క నేడు డా.బీఆర్ అంబే ద్కర్ సచివాలయంలో వేదపండితుల మం త్రోచ్చారణల మధ్య భాధ్యతలు స్వీకరి ంచారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమా నికి మంత్రి కుటుంబ స భ్యులు హాజర య్యారు. ఈ సందర్భం గా మంత్రిని ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి లతోపాటు పలువురు ఎమ్మెల్యేలు పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హ నుమంత రావు, కార్యదర్శి స్మితా సబ ర్వాల్ వివిధ శాఖల ఉన్నతాధికారు లు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలో పలువురు ఐఏఎస్ ల బదిలీలు



హైదరాబాద్, డిసెంబర్ 14:తెలంగాణ రాష్ట్రంలో పలు శాఖలకు చెందిన ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. పలువురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా కేంద్ర సర్వీసులో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారిణి అమ్రపాలిని రాష్ట్ర సర్వీసులకు తీసుకువచ్చారు. ఆమెకు అత్యంత కీలకమైన హెచ్‌ఎండీఏ కమిషనర్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. హైదరాబాద్ మెట్రోపాలిటిన్ డెవలప్ మెంట్ అథారిటీ కమిషనర్ గా అమ్రపాలి నియామకం ప్రస్తుతం ఆసక్తిగా మారింది.
ఇరిగేషన్ సెక్రెటరీగా రిజ్వీని నియమిస్తూ ఆయనకు అదనంగా ట్రాన్స్ కో అండ్ జెన్ కో చైర్మన్ ఎండీగా బాధ్యతలను అప్పజెప్పింది. అలాగే, ట్రాన్స్ కో జాయింట్ మ్యానేజింగ్ డైరెక్టర్ గా సందీప్ కుమార్ ఝా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఓఎస్‌డీతో పాటు ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీగా ఐఏఎస్ కృష్ణ భాస్కర్ నియమించారు. ఎస్పీడీసీఎల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ముషారఫ్ అలీ, టీఎస్ఎన్‌పీడీసీఎల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా వరుణ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అగ్రికల్చర్ డైరెక్టర్‌గా బి. గోపి, ఆరోగ్య శాఖ కమిషనర్‌గా శైలజా రామయ్యర్ లను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## పొంగులేటికి అభినందనలు తెలిపిన..తుమ్మల



ఖమ్మం, డిసెంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రిగా సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అభినందించారు. సచివాలయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలోకి మొదటిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డిని అయన చాంబార్ కి వెళ్ళి శాలువా కప్పి అభినందనలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు, తుమ్మల వెంట ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, కూనంనేని, జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, నల్లమల్ల వేబకటేశ్వర్లు తదితరులున్నారు.

## రాజన్న సిరిసిల్లలో దారుణం.. భూ తగాదాలతో తమ్ముడిని నరికి చంపిన అన్న

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. భూ తగాదాలతో ఓ యువకుడిని గొడ్డలితో అత్యంత దారుణంగా హతమార్చడం స్థానికంగా కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే..తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లెలో త్యాగ రాకేష్ (25)ని అతడి చిన్నమ్మ కొడుకు త్యాగ తిరుపతి గొడ్డలితో నరికి చంపాడు. రాకేష్ హత్యకు భూ తగాదాలే కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాకేష్ మరణంతో నర్సింహులపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## గిరిజనుల భూములతో తనకు ఎలాంటి సంబంధం లేదు : ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, డిసెంబర్ 14: గిరిజన భూములతో తనకు ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్పష్టం చేశారు. తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుపై కోర్టును ఆశ్రయించినట్లు గురువారం మీడియాకు వివరించారు. గిరిజన భూముల తో తనకు ఎలాంటి సంబంధం లేకుండా అట్రాసిటి కేసును ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు.
భూములను అక్రమించినట్లు వచ్చిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూడుచింతల పల్లి కేశవరంలోని 47 ఎకరాల 18 గుంటల భూమిలో తన పేరిట పాస్‌బుక్ లేదా పహణీలోనైనా తన పేరు ఎక్కడా లేదని పేర్కొన్నారు.

**నేటి కందం- నేటికి అందం**

ప్రత్యేకాంధ్రమ్మునకై
అత్యంత నిబద్ధుడగుచు నాత్మార్పణమున్
స్తుత్యుండగు శ్రీరాములు
సత్యపథమ్మున నొనర్చి శాశ్వతు డయ్యెన్ ?

( 15-12-1952 పొట్టి శ్రీరాములు
ఆత్మార్పణ చేసినరోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# పొగాకు ఉత్పత్తుల వినియోగం తగ్గించలేమా..?

ప్రపంచ దేశాల్లో పొగాకు ఉత్పత్తుల వినియోగంలో ఇండియా 2వ స్థానంలో ఉంది. పొగాకు ఉత్పత్తుల్లో బీడీలు, చుట్టలు, సిగరెట్లు, జర్దా, హుక్కా, నశం, పొగాకు పైప్, గుట్కా, డోకా, ఖైనీ, క్రెటెక్స్, ఎలక్ట్రానిక్ సిగరెట్లు లాంటి అనేక ఉత్పత్తులు వస్తాయి. ఇండియాలో దాదాపు 267 మిలియన్ల పొగాకు ఉత్పత్తుల వినియోగదారులు (42.4 శాతం పురుషులు, 14.2 శాతం మహిళలు) ఉన్నారు. మన దేశంలో 15 ఏండ్లు దాటిన పెద్దలు 28.6 శాతం, 13-15 ఏండ్ల లోపు విద్యార్థులు 8.5 శాతం (9.6 శాతం బాలురు, 7.4 శాతం బాలికలు) పొగాకు దురలవాటులో మునిగి పోయి ఉన్నారు. ప్రత్యక్షంగా పొగాకు ఉత్పత్తులను వాడే వారితో పాటు 30.2 శాతం పెద్దలు, 21 శాతం 13-15 ఏండ్ల యువత పరోక్షంగా పొగాకు పొగ పీల్చుతూ, సెకండ్‌హాండ్ స్మోకర్స్‌గా జబ్బులపాలు అవుతున్నారు. పొగాకు వినియోగంతో కాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాసకోశ సంబంధ వ్యాధులు లాంటివి పెరుగుతున్నాయి. పొగాకు దురలవాటుతో ఇండియాలో ప్రతి ఏట 1.2 మిలియన్ల మరణాలు నమోదు కావడం దురదృష్టకరం. ప్రపంచంలోని స్మోక్‌లెస్ పొగాకు వినియోగం 70 శాతం భారత్‌లోనే జరుగుతోంది. మె?త్తం క్యాన్సర్ కేసుల్లో 27 శాతం కేసులు పొగాకు దురలవాటు వల్లనే నమోదు అవుతున్నాయి. పొగాకు దురలవాటుతో జీవితకాలం 6-10 ఏండ్లు తగ్గవచ్చని హెచ్చరిస్తున్నారు. పొగాకు దురలవాటుతో భారతదేశం రూ: 1,77,340 కోట్ల ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తున్నదని అంచనా.

## పొగాకు వినియోగ కట్టడికి ప్రభుత్వ చొరవ శూన్యం:

పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల్లో ఉత్తమమైన మార్గంగా పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచడం జరగాలి. 2017 తరువాత గత 4-ఏండ్లుగా పొగాకు ఉత్పత్తులపై భారత ప్రభుత్వం పెద్దగా పన్నులను పెంచలేదు. 2020-21 బడ్జెట్‌లో సిగరెట్లపై 5 శాతం వరకు పన్నులు పెంచడం జరిగింది. పొగాకు ఉత్పత్తులపై పన్ను పెంచని కారణంగా పరిశ్రమలు అధిక లాభాలను పొందుతూ, పొగాకు వాడకాన్ని ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచడంతో పొగాకు ఉత్పత్తుల ధరలు పెరిగి దురలవాటు తగ్గడంతో పాటు ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. పొగాకు ఉత్పత్తుల పన్నులతో (ఎక్సైజ్ డ్యూటీ, జియస్‌టి, యన్‌సిసిడి, సెస్ లాంటివి) రూ: 53,750 కోట్ల రెవెన్యూ సమకూరుతోంది. గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే వివరాల ప్రకారం 2009-10 నుంచి 2016-17 వరకు పొగాకు వాడకం పడిపోవడంతో ఇండియాలో 17.3 శాతం వినియోగం తగ్గింది.

## పన్నులు పెంచడమే మార్గమా:

ప్రపంచవ్యాప్తంగా పొగాకుపై పన్నులు పెంచడం మాత్రమే దాని వినియోగాన్ని తగ్గిస్తుందని అభిప్రాయపడుతున్నారు. పొగాకు పన్నులు తక్కువగా ఉండడంతో అలవాటు కలిగిన వారిలో వాడకం పెరగడంతో పాటు కొత్త వినియోగదారులు పుట్టుకొస్తున్నారని తెలుస్తున్నది. నేషనల్ హెల్త్ పాలసీ-2017 ప్రకారం 2025 నాటి భారత ప్రభుత్వం పొగాకు వినియోగాన్ని 30 శాతం తగ్గించాలనే లక్ష్యం పెట్టుకుంది. భారత ప్రభుత్వం బీడీలపై 22 శాతం, సిగరెట్లపై 53 శాతం, పొగరాని పొగాకు ఉత్పత్తులపై 63 శాతం పన్నులు విధిస్తున్నది. డబ్ల్యూహెచ్‌ఓ ప్రతిపాదనల ప్రకారం పొగాకు ఉత్పత్తులపై కనీసం 75 శాతం పన్నులు విధించాల్సి ఉంటుంది. జియస్‌టీ పన్నుల విధానం ప్రవేశ పెట్టిన తరువాత గత 4-ఏళ్ళలో పొగాకుపై పన్నులను పెంచకపోవడం సోచనీయం. పొగాకు మె?త్తం పన్నులో సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ షేర్ 2017 నుంచి 2021 వరకు బీడీలపై 17 శాతం నుంచి 1 శాతం వరకు, సిగరెట్లపై 54 శాతం నుంచి 8 శాతం వరకు, పొగరాని ఉత్పత్తులపై 59 శాతం నుంచి 11 శాతం వరకు తగ్గించడం ఆశ్చర్యకరంగా తోస్తున్నది.

## అనర్థాల పట్ల అవగాహన కల్పించని ప్రభుత్వ యంత్రాంగం:

పొగాకు ఉత్పత్తులపై పన్నులను పెంచుతూ, నిత్యసరాలపై పన్నులు తగ్గిస్తే పేదలకు అసలైన న్యాయం జరుగుతుంది. పొగాకు ఉత్పత్తులు చవకగా, తక్కువ పన్నులతో లభించిన ఫలితంగా ప్రజావినియోగం, ముఖ్యంగా పేదల్లో పెరుగుతూ అతి పెద్ద ప్రజారోగ్య సమస్య ఉత్పన్నం అవుతున్నది. ప్రపంచ దేశాలు ప్రతి ఏట పొగాకు పన్నులు పెంచడం జరిగినా, భారత్‌లో మాత్రం గత కొన్ని ఏండ్లుగా పన్నులు పెంచకపోవడంలో ఆంతర్యం అర్థం కావడం లేదు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారత ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై అన్ని రకాల పన్నులను క్రమంగా పెంచడం జరగాలి. బీడీ, సిగరెట్, జర్దా లాంటి ఉత్పత్తుల ధరల్ని పెంచడంతో క్రమంగా వాటి ప్రజావినియోగం తగ్గుతూ, ప్రజారోగ్యం కుదుట పడుతుందని గమనించాలి. పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని ప్రకటనలు చేసి ప్రజారేగ్యాన్ని పొగాకు మంటలకు వదిలేయరాదని, పొగాకు ఉత్పత్తుల వాడకంతో వచ్చే అనారోగ్య అనర్థాల గూర్చి ప్రజలకు సరైన అవగాహన కల్పించడానికి ప్రభుత్వాలకు సమయం దొరక్కపోవడం విడ్డూరంగా తోస్తున్నది.

ఆరోగ్యకర భారత నిర్మాణంలో పొగాకు ఉత్పత్తులకు తావులేదనే విషయాలను ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, పౌర సమాజం మరువరాదు.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# గ్లోబల్ పార్ట్ నర్ శిప్ ఆన్ ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్ వార్షిక శిఖర సమ్మేళనాన్ని ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:గ్లోబల్ పార్ట్ నర్‌శిప్ ఆన్ ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్ (జిపిఎఐ) శిఖర సమ్మేళనాన్ని న్యూ ఢిల్లీ లోని భారత్ మండపం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ప్రారంభించారు. గ్లోబల్ ఎఐ ఎక్స్ పో లో ఆయన అడుగిడి, పరిశీలించారు. జిపిఎఐ అనేది కృత్రిమ మేధ (ఎఐ) తాలూకు సిద్ధాంతానికి మరియు అభ్యాసానికి మధ్య గల అంతరాయాన్ని భర్తీ చేసే లక్ష్యం తో 29 సభ్యత్వ దేశాలు అవలంబించనున్నటువంటి ఒక మల్టీ-స్టేక్ హోల్డర్ ఇనిశియేటివ్ గా ఉంది. ఈ లక్ష్య సాధన లో ఎఐ సంబంధి ప్రాధాన్య అంశాల పై అత్యాధునిక పరిశోధనల కు మరియు తత్సంబంధి కార్యకలాపాల కు సమర్థన ను అందించడం జరుగు తుంది. 2024 వ సంవత్సరానికి జిపిఎఐ తాలూకు లీడ్ చైర్ గా భారతదేశం ఉంది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, కృత్రిమ మేధస్సు కు సంబంధించి యావత్తు ప్రపంచం చర్చోపచర్చల లో నిమగ్నం అయిన తరుణం లో వచ్చే సంవత్సరం లో జరుగనున్న జిపిఎఐ సమిట్ కు భారతదేశం అధ్యక్షత వహించనుం డడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సకారాత్మకమైనటువంటి దృష్టి కోణాల తో పాటు నకారాత్మ కమైనటువంటి దృష్టి కోణాలు కూడ వెలుగు లోకి వస్తున్నాయి అని ప్రధాన మంత్రి చెప్తూ, ప్రతి ఒక్క దేశం భుజస్కందాల మీద బాధ్యత ఉంది అని నొక్కిపలికారు. జిపిఎఐ సమిట్ విషయం లో ఎఐ తాలూకు వివిధ పరిశ్రమ ప్రముఖుల తో సంభాషణ లు మరియు చర్చ లు జరుగుతూ ఉన్నాయి అని ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. ఎఐ ప్రతి ఒక్క దేశాన్ని ప్రభావితం చేసింది, అది చిన్న దేశం కావచ్చు లేదా పెద్ద దేశం కావచ్చు అని ఆయన అన్నారు; మరి ఈ విషయం లో జాగ్రత గా ముందంజ వేయాలి అని ఆయన సూచించారు. జిపిఎఐ సమిట్ లో చోటు చేసుకొనే చర్చ మానవ జాతి కి ఒక దిశ ను ఇవ్వడం తో పాటుగా మానవ జాతి కి సంబంధించిన మూల ఆధారాల ను సైతం పదిలం గా ఉంచబోతోంది అని ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఎఐ సంబంధి ప్రతిభ తో ముడిపడిన రంగం లో మరియు ఎఐ కి సంబంధించిన ఆలోచనల లో ప్రధానమైన పాత్రధారి గా భారత దేశం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఎఐ సంబంధి సాంకేతిక విజ్ఞానం యొక్క ఎల్లల ను విస్తరిస్తూ, ఈ రంగం లో పరిశోధన లు జరపడం లో భారతదేశాని కి చెందిన యువత ముందడుగు వేస్తున్న నేపథ్యం లో భారతదేశం లో ఎఐ సంబంధి హుషారైన చేతన గోచరిస్తున్నది అని ఆయన అన్నారు. ఎఐ సంబంధి ప్రదర్శన లో ఉంచిన ఉత్పాదనల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి, ఆ వస్తువులు సాంకేతిక విజ్ఞానం మాధ్యం ద్వారా సమాజం లో పరివర్తన ను తీసుకు వచ్చేందుకు జరుగుతున్న ప్రయాస లు అంటూ అభివర్ణించారు. ఇటీవలే ప్రారంభం అయినటువంటి ఎఐ ఎగ్రీకల్చర్ చాట్‌బాట్ ను గురించి ప్రధాన మంత్రి వెల్లడిస్తూ, ఈ పరిణామం రైతుల కు వ్యవసాయం సంబంధి వివిధ అంశాల లో సహాయకారి కానుంది అని వివరించారు. ఆరోగ్య సంరక్షణ మరియు సతత అభివృద్ధి లక్ష్యాల రంగం లో ఎఐ ని వినియోగించ ేకోవడాన్ని గురించి కూడ ఆయన వివరించారు. "భారతదేశం లో అభివృద్ధి మంత్రం అంటే అది 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రభుత్వం తన విధానాల ను, కార్యక్రమాల ను " అందరికీ ఎఐ" అనే స్ఫూర్తి తో రూపొందించింది అని ఆయన చెప్పారు. సామాజిక అభివృద్ధి కోసం మరియు అన్ని వర్గాల వారి వృద్ధి కోసం ఎఐ యొక్క దక్షతల ను ఎక్కువ లో ఎక్కువ గా ఉపయోగించుకోవడం కోసం ప్రభుత్వం పాటు పడుతుంది, అదే కాలం లో ఎఐ ని బాధ్యతాయుక్తం గాను మరియు నీతి యుక్తం గాను వినియోగిస్తుంది అని ఆయన అన్నారు. కృత్రిమ మేధ అంశం లో ఒక జాతీయ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం గురించి, త్వరలో ప్రారంభించబోయే ఎఐ మిశన్ ను గురించి ప్రధాన మంత్రి వెల్లడించారు. ఎఐ మిశన్ అనేది ఎఐ తాలూకు కంప్యూటింగ్ పవర్స్ ను ఖాయం చేస్తుంది అని ఆయన అన్నారు. ఇది భారతదేశం లో స్టార్ట్-అప్స్ కు మరియు నూతన ఆవిష్కర్తల కు మెరుగైన సేవల ను అందిస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. దీనితో పాటు గా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, ఇంకా విద్య బోధన రంగాల లో ఎఐ అప్లికేశన్స్ ను కూడా ప్రోత్సహిస్తుంది అని ఆయన వివరించారు. విద్య బోధన సంబంధి శిక్షణ సంస్థ ల మాధ్యం ద్వారా రెండో అంచె నగరాల లో మరియు మూడో అంచె నగరాల లో ఎఐ సంబంధి నైపుణ్యాల విస్తృతి ని గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఎఐ సంబంధి కార్యక్రమాల ను ప్రోత్సహించేటటువంటి భారతదేశం యొక్క జాతీయ స్థాయి ఎఐ పోర్టల్ ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఐరావత్ (ఎఐఆర్‌ఎడబ్ల్యుఎటి) కార్యక్రమాన్ని ప్రస్తావించారు. పరిశోధనల కు సంబంధించినటువంటి ప్రతి ఒక్క ప్రయోగశాల కోసం, పరిశ్రమ రంగం కోసం మరియు స్టార్ట్-అప్ ల రంగం కోసం ఒక ఉమ్మడి ప్లాట్ ఫార్మ్ ను త్వరలో ప్రవేశపెట్టడం జరుగుతుంది అని ఆయన తెలియజేశారు.

ఎఐ యొక్క ప్రాముఖ్యాన్ని గురించి ప్రధాన మంత్రి నొక్కి చెప్తూ, ఎఐ అనేది నూతన భవిత ను తీర్చిదిద్దేందుకు ఒక పెద్ద ఆధారం అవుతోంది అని వ్యాఖ్యానించారు. ఎఐ అనేది ప్రజల ను కలిపి ఉంచడం తో పాటు, ఆర్థిక అభివృద్ధి కే కాకుండా సమానత్వాని కి మరియు సామాజిక న్యాయ ఓని కి సైతం పూచీ పడుతుంది అని ఆయన అన్నారు. ఎఐ ని మరిన్ని వర్గాల వారి చెంతకు తీసుకు పోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన ఉద్ఘాటించారు. "ఎఐ ఎంత విస్తృతం అయితే, ఎఐ యొక్క అభివృద్ధి యాత్ర అంత వ్యాప్తి చెందుతుంది, ఎఐ ఎంత జన బాహుళ్యాని కి సమీపిస్తే, దాని తాలూకు ఫలితాలు అంతగా వృద్ధి చెందుతా యి" అని ఆయన అన్నారు. గడచిన శతాబ్ద కాలం లో సాంకేతిక విజ్ఞానం యొక్క ప్రాప్తి అసమానమైంది గా ఉన్న కారణం గా సమాజం లో సమానత్వ లోపం అంతగా పెచ్చుపెరిగింది అని ఆయన అన్నారు. దీనిని నివా రించడం కోసం సాంకేతిక విజ్ఞానాన్ని సమానత్వ వ్యాప్తి ప్రధానమైంది గా మలచడం లో ప్రజాస్వామిక విలువల ను నిర్లక్ష్యం చేయకూడదు అంటూ ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. "ఎఐ యొక్క అభివృద్ధి గతి అనేది పూర్తి గా మానవీయ విలువల పైన మరియు ప్రజాస్వామిక విలువల పైన ఆధార పడి ఉంటుంది. సామర్థ్యానికి, నైతిక త్వానికి, దక్షత కు తోడు భావోద్వేగాల కు కూడా ఒక పీట ను వేయవలసిన అగత్యం మన మీద ఉంది'' అని ఆయన అన్నారు. ఏదైనా ఒక వ్యవస్థ ను పది కాలాల పాటు మనుగడ లో ఉంచాలి అంటే గనుక దానిని మార్పుల కు వీలు ఉండేటటువంటిది గాను, పారదర్శకమైంది గాను మరియు విశ్వసనీయమైందిగాను మలచడం అనేది ముఖ్యం అని ప్రధాన మంత్రి ఉద్బోధించారు. "ఎఐ అనేది పరివర్తనాత్మకమైంది అనడం లో ఎటువంటి అనుమానం లేదు. అయితే, దీనిని మరింత ఎక్కువ పారదర్శ కమైంది గా తీర్చిదిద్దవలసిన బాధ్యత కూడా ఉంది" అని ఆయన అన్నారు. సమాచారాన్ని పారదర్శకత తో కూడుకొన్నది గా మరియు ఎటువంటి పక్షపాతాని కి తావు ఇవ్వనటువంటిది గా ఉంచడం అనేది ఒక మంచి నాంది ప్రస్తావన కాగలుగుతుంది అని ఆయన అన్నారు. కృత్రిమ మేధ తాలూకు అభివృద్ధి యాత్ర లో ఏ ఒక్కరిని విడిచిపెట్టి ముందుకు వెళ్ళడం జరుగదు అని అన్ని దేశాల కు హామీ ని ఇవ్వడం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఎఐ కి సంబంధించిన నీతి పరమైన, ఆర్థిక పరమైన మరియు సామాజిక పరమైన అంశాల ను పరిష్కరించినప్పుడు మాత్రమే ఎఐ లో విశ్వాసం వర్ధిల్లగలుగుతుంది అని ఆయన అన్నారు. దీనిని సాధించడాని కి ఉన్న ఒక దారి ఏది అంటే అది ఎఐ యొక్క వృద్ధి క్రమం లో అప్‌స్కిలింగు కు మరియు రీస్కిలింగు కు చోటు ను చూపించడం అని ఆయన అన్నారు.

# గ్రూప్-2తో పాటే 3 పరీక్షలకు కసరత్తు

హైదరాబాద్, డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); గ్రూప్-4 పరీక్ష ఇప్పటికే జరగ్గా.. గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఇక.. గ్రూప్-3 పరీక్ష తేదీని ప్రకటించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో త్వరలోనే గ్రూప్-2తోపాటు గ్రూప్-3 పరీక్షలకు కొత్త తేదీలను ప్రకటించాలని టీఎస్‌పీఎస్సీ యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. టీఎస్‌పీఎస్సీపై తాజాగా సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి కమిషన్‌ను ప్రక్షాళన చేస్తామని ప్రకటించడం, కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి సహా సభ్యులు రాజీనామాకు సిద్ధపడటం చూస్తుంటే.. రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన గ్రూప్-2 పరీక్ష.. షెడ్యూల్ ప్రకారం జనవరి 6, 7 తేదీల్లో జరుగడం కష్టమేనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో మూడోసారి రీ షెడ్యూల్ చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్రంలో గ్రూప్-2 క్యాటగిరీ కింద 18 విభాగాల్లో 783 పోస్టుల భర్తీకి గత డిసెంబర్ 29న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. 5,51,943 మంది దరఖాస్తు చేశారు. సగటున ఒకో ఉద్యోగానికి 705 మంది పోటీలో ఉన్నారు. ఈ ఏడాది ఆగస్టు 29, 30 తేదీల్లోనే నిర్వహించాల్సి ఉండగా, అదే నెలలో మరికొన్ని పరీక్షలు ఉండటంతో పరీక్షను వాయిదా వేసి, మరికొంత సమయం ఇవ్వాలని అభ్యర్థులు కోరారు. పరీక్షను వాయిదా వేసిన కమిషన్.. నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈలోపే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మరోమారు వాయిదా పడింది.

# ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్, బయోమెట్రిక్ అనుసంధానం చేయాలి

## -బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ కోవూరి



న్యూఢిల్లీ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);, ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్,బయోమెట్రిక్ అనుసంధానం చేయాలని ఆశ్రయించిన బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ . జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుదవారం భారత ఎన్నికల కమిషన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడే ప్రజా పరిపాలనలో భాగంగా నిర్వహించే ఎన్నికలను ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్ మరియు బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానం చేసి నిర్వర్తిస్తే ఎన్నికల విధానంలో ఎటువంటి అవక తవకలు జరగకుండా ప్రజాస్వా మ్యాన్ని కాపాడే బాధ్యత మన అందరి దని అందులో భాగంగా భారత ఎన్నికల కమిషన్ ఇట్టి విషయంలో చిత్తశుద్ధి వహించి సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్ మరియు బయోమెట్రిక్ మిషన్ ను అనుసంధా నం చేసి నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ బీసీవై పార్టీ నాయకులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# యుగాంతం నుంచి తప్పించుకునేందుకు స్పెషల్ ఇండ్లు..

## -బుకింగ్స్ కోసం క్యూ కడుతున్న మిలియనీర్లు

న్యూ ఢిల్లీ , డిసెంబర్ 14(ఎక్స్ ప్రెస్ న్యూ స్): 2012లో ప్రపంచం అంతమైపోతుందన్నారు. దీనిపై ఏకంగా ఓ సినిమానే వచ్చింది. అయితే, అలా ఏమీ జరుగలేదు. అయినప్పటికీ, యుగాంతం మీద చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉన్నది. ప్రళయం వచ్చినా తాను, తన కుటుంబ సభ్యుల ప్రాణాలను భద్రంగా కాపాడుకోవాలన్న ఆశ ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. అలాంటివారి కోసం అమెరికాలోని ఓ సంస్థ అత్యంత శక్తిమంతమైన ఇండ్లను నిర్మిస్తున్నది. అవే 'డూమ్స్ డే ఇండ్లు'అమెరికాకు చెందిన వివోస్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ అత్యంత శక్తిమంతమైన బంకర్లలాంటి ఇండ్లను నిర్మిస్తున్నది. వీటినే 'డూమ్స్ డే ఇండ్లు'గా పిలుస్తున్నారు. భూమి లోపల వీటి నిర్మాణాన్ని చేపడుతున్నది. భూకంపాలు, ప్రచండ గాలులు, సునామీలను తట్టుకొనే విధంగా ప్రత్యేకమైన కాంక్రీటు, ఇనుము, స్టీల్‌తో పది అడుగుల వెడల్పాటి గోడలతో ఈ ఇండ్లను సిద్ధం చేస్తున్నారు.

### వీటి ధర ఎంత?

ప్రాథమికంగా 575 ఇండ్లను నిర్మించేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్టు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇందులో 10 వేల మంది ఏడాదిపాటు నివాసం ఉండేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. అద్దె రూ. 46 లక్షలుగా ఖరారు చేసినట్టు వివరించారు. ఇప్పటికే పలువురు మిలియనీర్లు ఇండ్లను బుకింగ్ చేసుకొన్నట్టు చెప్పారు.

### 'డూమ్స్ డే క్లాక్'తో కొత్త భయాలు

భూగోళంపై మానవాళి అంతం లేదా ప్రళయాన్ని సూచించే 'డూమ్స్ డే క్లాక్'లో సమయాన్ని మిడ్‌నైట్‌కు కేవలం 90 సెకండ్ల ముందుకు ఇటీవల సెట్ చేశారు. 1991లో కోల్డ్ వార్ ముగిసిన తర్వాత 17 నిమిషాలుగా ఉన్న క్లాక్ టైమింగ్, 90 సెకండ్లకు తగ్గించడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నది. కరోనా, వాతావరణంలో మార్పులు, కొత్త వ్యాధులు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-గాజా ఉదంతం, అణ్వాయుధాల బెదిరింపులు వెరసి ఈ సంక్షోభాలు ఇలాగే కొనసాగితే.. ప్రపంచం అంతమవడానికి ఎంతో కాలంపట్టదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్నది.

అందుకే, డూమ్స్ డే ఇండ్లకు గిరాకీ పెరుగుతున్నట్టు సంబంధిత కంపెనీ తెలిపింది.

# అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్.. శబరిమలకు వందే భారత్ రైలు !

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:శబరిమలకు వెళ్లే యాత్రికుల రద్దీని దృష్టి.. దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం వందే భారత్ రైలును నడపాలని నిర్ణయించింది. వారంలో రెండు రోజులు పాటు చెన్నై-కొట్టాయం మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు ప్రకటించింది. వందేభారత్ రైలు (06151 నెంబరు) డిసెంబరు 15, 17,22, 24 తేదీల్లో చెన్నై నుంచి, డిసెంబరు 16,18,23,25 కొట్టాయం నుంచి బయలుదేరుతుంది. డిసెంబర్ 15, 17, 22, 24 తేదీల్లో చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ రైల్వే స్టేషన్ నుంచి నుంచి తెల్లవారు జామున 4.15గంటలకు బయల్దేరి అదే రోజు సాయంత్రం 4.15 గంటలకు కొట్టాయం చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో ఇదే వందేభారత్ శబరి రైలు డిసెంబర్ 16, 18, 23, 25 తేదీల్లో కొట్టాయం నుంచి ఉదయం 4.40 గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 5.15 గంటలకు చెన్నై చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు.

# "రేషన్" ప్రహసనం చేస్తే చర్య తప్పదు

## -పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్



రంగా రెడ్డి డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్()ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్టాత్మక మైనదని దీన్ని ప్రహసనం చేసే వాళ్ల పై చర్యలు తీసుకోవడమే గాక, జైలు కు పంపడం ఖాయం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. బుధవారం నాడు ఆయన ఆమన గల్లు పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..చౌక దుకాణాల్లో అవకతవకలు ఉంటే, డీలర్ షిప్ రద్దు కు సిఫారసు చేస్తానన్నారు. రేషన్ డీలర్లు కొందరు గిడ్డంగి పై ఫిర్యాదు చేసిన దరిమిలా..లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లో ఎటువంటి, అవకతవకలు ,అక్రమాలు లేకుండా నిర్వహించాలన్నారు. ఉదాసీనత జాప్యం, అలసత్వం,ఇవేవీ క్షమార్హం కావని హెచ్చరించారు. గిడ్డంగి లో ఎలక్ట్రానిక్ తూకం యంత్రం ను ఉపయోగించకుండా నేరుగా ఎందుకు పంపుతున్నారు అని గిడ్డంగి బాధ్యులను ప్రశ్నించారు. అక్కడ ఉన్న కొందరు డీలర్ ల కు రఘునందన్ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. రేషన్ దుకాణాల ను ఇష్టా రాజ్యంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేయడం ఖాయం అని రఘునందన్ స్పష్టం చేశారు. 13 రోజులు ఐనా ఇంకా కొన్ని రేషన్ దుకాణాల కు బియ్యం చేరక పోవడం పై కారణం వివరించాలని గిడ్డంగి బాధ్యులను నిలదీశారు.

# ధరణి పోర్టల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

## -ధరణి లోటు పాట్లపై పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు

హైదరాబాద్ డిసెంబర్:(ఎక్స్ ప్రెస్ న్యూస్ )14: సచివాలయంలో ధరణి పోర్టల్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ధరణి లోటు పాట్లపై వారం పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీసీఎల్ కమిషనర్ నవీన్ మిట్టల్‌కు ఆదేశాలు ఇచ్చారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు నివేదికలో పొందుపరచాలని సూచించారు. ధరణి యాప్ భద్రతపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి లావాదేవీలపై వస్తున్న విమర్శలపై డేటా రూపంలో వివరణ ఇవ్వాలని అధికారులను సీఎం కోరారు. నెలకోసారి మండల రెవెన్యూ కార్యాలయాల్లో సదస్సులు నిర్వహించాలని, ఎన్నికల్లో ధరణి వ్యవస్థ రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాల భర్తీపై సీఎం చర్చించారు

# ఏపీ హైకోర్టు తిరుమల తిరుమతి దేవస్థానానికి షాక్

## -ఆలయ నిధులు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీని తప్పుపట్టిన కోర్ట్

తిరుమల డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఏపీ హైకోర్టు తిరుమల తిరుమతి దేవస్థానానికి షాక్ ఇచ్చింది. ఆలయానికి వస్తున్న నిధుల నుంచి తిరుపతి మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేయడాన్ని తప్పుపట్టింది. టీటీడీ బోర్డు కు వస్తున్న నిధుల్లో ఒక శాతం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయిస్తామని ప్రకటించి అందులో భాగంగా వంద కోట్ల రూపాయలను మున్సిపల్ కార్పొరేషన్‌కు పారిశుధ్య పనులకు మళ్లించింది. ఈ చర్య సబబు కాదని పేర్కొంటూ బీజేపీ నాయకుడు భానుప్రకాశ్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం కోర్టులో పిటిషన్ కేసు విచారణకు రాగా ఆలయ నిధులు మళ్లించడం దేవాదాయ చట్టం సెక్షన్ 111కు విరుద్ధమని స్పష్టం చేసింది. సంబంధిత కాంట్రాక్టర్లకు సొమ్ము విడుదల చేయొద్దని, టెండర్ ప్రక్రియ కొనసాగించుకోవచ్చని కోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొంది. రెండు వారాల్లోగా టీటీడీ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## కొత్త శీర్షిక ప్రారంభం

### నాకు నచ్చిన కథ

నేటి నిజం దిన పత్రిక సాహితీ కెరటాలులో త్వరలో కొత్త శీర్షిక ప్రారంభిస్తున్నాం.

"నాకు నచ్చిన కథ" శీర్శికలో మంచి కథలనుపాఠకులకు అందించాలనేది లక్ష్యం.

ఈ శీర్శికలో ప్రచురించడానికి ఎవరైనా కథలను సూచించవచ్చు.

అవి పుస్తకాల్లో వచ్చినవైనా పత్రికల్లో వచ్చినవైనా మీకు గుర్తుండి పోయిన కథలు ఈ శీర్శికకు పంపవచ్చు.

ఆ కథ ఎందుకు నచ్చిందో ఆ కథ విశిష్టత ఏమిటో ఒక పేజీ విశ్లేషణ ఆ కథతో పాటు పంపండి

మీకు నచ్చిన కథను డిటిపి చేసి ఒపెన్ ఫైలు, పిడిఎఫ్ పంపి సహకరించడం మీ వంతు. ఎంపిక చేసి ప్రచురించడం మా వంతు. సుప్రసిద్ధ సీనియర్ రచయిత **బి.ఎస్.రాములు** గారు ఈ శీర్షికను నిర్వహిస్తారని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

- సంపాదకులు

'నేటినిజం' దినపత్రిక, మాతృశ్రీ నిలయం
ఎస్.ఆర్.టి. 169, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020
email: netinizam2020@gmail.com

# ప్రత్యేక ఆకర్షణగా బైరామాల్‌గూడ జంక్షన్ లూప్‌లు, సెకండ్ లేవల్ పై ఓవర్లు : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 14: ఎల్బీనగర్ నియోజకవర్గం బైరామల్‌గూడ జంక్షన్‌లో నూతనంగా నిర్మిస్తున్న లూప్‌లు, సెకండ్ లేవల్ పై ఓవర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎస్ఆర్‌డీపీ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న లూప్‌లు, సెకండ్ లేవల్ పై ఓవర్ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఆర్‌డీపీ పనుల్లోని 47 ప్రాజెక్టులలో 36 ప్రాజెక్టులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. బైరామల్‌గూడ జంక్షన్‌లో లూప్‌ల నిర్మాణం ద్వారా ఎల్బీనగర్, చంపాపేట, సాగర్ రింగ్‌రోడ్డు మార్గాల వైపు వెళ్లేందుకు ఈ లూప్‌లు ఉపయోగపడతాయని అన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు తరహాలో బైరామల్‌గూడ జంక్షన్‌లో లూప్‌ల నిర్మాణం జరుగుతోందన్నారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రూ. 135 కోట్ల వ్యయంతో లూప్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ఈ లూప్‌లు పనులు పూర్తయిపోయి ప్రజలకు అందు బాటులోకి రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, ఎస్ఇ రవీందర్‌రెడ్డి, ఈఈ రోహిణి, డిఈ కార్తిక్, ఏఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌ను నెం.1లో నిలుపుతాను అంటే ఏంటో అనుకున్నా...

### -నిరుద్యోగంలో మొదటి స్థానంలో నిలిపిన ఘనత జగన్‌కే దక్కుతుంది

విశాఖపట్నం డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రతీ రోజు ఏదో ఒక అంశంపై ట్విట్టర్ వేదికగా సీఎంపై గంటా విరుచుకుపడుతూనే ఉన్నారు. తాజాగా మరోసారి జగన్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను నెం.1లో నిలుపుతాను అంటే ఏంటో అనుకున్నామని.. నిరుద్యోగంలో అని గ్రహించలేక పోయాము జగనన్న అంటూ ఎద్దేవా చేశారు. చరిత్రలో బీహార్‌ను కూడా వెనక్కి నెట్టేసి మరీ పట్టభద్రులను నిరుద్యోగంలో 24%తో మొదటి స్థానంలో నిలిపిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జాతీయ సరాసరినే 13.4 శాతంగా ఉంటే జాతీయ సరాసరి కన్నా 11 శాతం అధికంగా రాష్ట్రంలో ఉన్న గ్రాడ్యుయేట్స్‌ను నిరుద్యోగంలోకి నెట్టేశారన్నారు. జాతీయ సగటు కంటే నిరుద్యోగంలో 12 రాష్ట్రాలు పైన ఉంటే వాటిల్లో ఏపీనే అగ్రస్థానంలో నిలిపారన్నారు. కేవలం కక్షలు కార్పణ్యాలపైన దృష్టి పెట్టి రాష్ట్రాన్ని అట్టడుగుకు నెట్టేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని ఒక్క నిరుద్యోగంలోనే కాదు అన్ని రంగాలలో పాతాళంలోకి నెట్టేశారన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు అధైర్య పడాల్సిన అవసరం లేదని.. 2024లో చంద్రబాబు నాయుడు అనే బ్రాండ్‌తో రాష్ట్రానికి పూర్వ వైభవం రావడం తథ్యమని స్పష్టం చేశారు. యువత ఓటు అనే ఆయుధంతో ఈ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడి, రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

# గిరాకీ-సరఫరా సూత్రం ఆధారంగా విమాన ప్రయాణ ధరలు మారుతూ ఉంటాయి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: భారతదేశంలోని విమాన ప్రయాణాలను కాలం ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. సాధారణంగా, మే-జూన్‌లో విమాన ప్రయాణాలు ఎక్కువగా ఉంటాయి. జులై నెల మధ్య వరకు అంతర్జాతీయ రాకపోకలు ఎక్కువగా కొనసాగుతాయి. వర్షాకాలం, ఇతర మతపరమైన కారణాల వల్ల జులై నుంచి సెప్టెంబర్ వరకు ప్రయాణాలు తగ్గుతాయి. అక్టోబర్‌లో, దసరాతో పండుగల సీజన్ ప్రారంభం అవుతుంది. విమాన ప్రయాణాలు మళ్లీ పెరుగుతాయి, జనవరి మధ్య నాటికి డిమాండ్ తగ్గుతుంది. ఏప్రిల్ చివరి వారం వరకు డిమాండ్‌లో తగ్గదల కొనసాగుతుంది. మళ్లీ, వేసవి సెలవుల కారణంగా డిమాండ్ పెరుగుతుంది.

గిరాకీ-సరఫరా సూత్రం ఆధారంగా విమాన ప్రయాణ ఛార్జీలు మారుతూ ఉంటాయి. ఒక విమానంలో ఇప్పటికే విక్రయించిన సీట్ల సంఖ్య, ప్రస్తుత ఇంధన ధర, ఆ మార్గంలో విమానం సామర్థ్యం, విమానయాన రంగంలో పోటీ, సీజన్, సెలవులు, పండుగలు, సుదీర్ఘ వారాంతాలు, సంఘటనలు (క్రీడలు, ఉత్సవాలు, పోటీలు) వంటి అనేక అంశాలపై కూడా ఛార్జీలు ఆధారపడి ఉంటాయి.

ప్రస్తుత నిబంధనల ప్రకారం, విమాన ప్రయాణ ధరలను ప్రభుత్వం నిర్ణయించదు, నియంత్రించదు. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్-1937లోని 135 నిబంధనలోని (1) ఉప నిబంధన ప్రకారం, విమానయాన సేవల్లో నిమగ్నమైన ప్రతి విమాన సంస్థ, కార్యకలాపాల ఖర్చు, సేవలు, సాధారణంగా అమలులో ఉన్న ధరలు సహా అన్ని సంబంధిత అంశాలకు సంబంధించి ధరలను ఏర్పాటు చేయాలి. పైన చెప్పిన నిబంధనకు లోబడి, విమాన ప్రయాణ ధరలను ఆయా సంస్థలు సొంతంగా నిర్ణయించుకోవచ్చు.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిబంధనల ప్రకారం, విమానం రద్దు ఆలస్యం కారణంగా ప్రభావితమైన ప్రయాణీకులకు ఆ విమానయాన సంస్థ సౌకర్యాలు కల్పించాలి. "బోర్డింగ్ నిరాకరణ, విమానాల రద్దు, విమానాల ఆలస్యం కారణాల వల్ల ప్రయాణికులకు విమానయాన సంస్థలు అందించాల్సిన సౌకర్యాలు" అనే శీర్షికతో సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్ (సీఏఆర్) సెక్షన్ 3, సిరీస్ ఎం, పార్ట్ ఎఎ జారీ అయింది.

ఒకవేళ విమానం రద్దయితే, ప్రయాణీకుడికి ఆ విషయం గురించి ముందుగా తెలియజేయకపోతే, ఆ విమానయాన సంస్థ ప్రత్యామ్నాయ విమానాన్ని అందించాలి. లేదా, విమాన టిక్కెట్ పూర్తి ధరతో పాటు పరిహారం అందించాలి. దీనికి అదనంగా, ప్రత్యామ్నాయ విమానం కోసం ఎదురుచూసే సమయంలో విమానాశ్రయంలో ప్రయాణీకులకు భోజనం సహా తగిన సదుపాయాలు అందించాలి. విమానం ఆలస్యమైతే, ఆ విమానం వచ్చే వరకు, విమానయాన సంస్థ తన ప్రయాణీకులకు భోజనం, ఫలహారాలు/హోటల్ వసతి/ ప్రత్యామ్నాయ విమానం/పూర్తి వాపసు అందించాలి.

దేశీయ విమానయాన సంస్థలు నిర్దేశిత నిబంధనలు పాటిస్తున్నాయో, లేదో తనిఖీ చేయడానికి డీజీసీఏ దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో తనిఖీలు నిర్వహిస్తుంది. ఏదైనా విమానయాన సంస్థ సీఏఆర్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తనిఖీ సమయంలో గుర్తిస్తే, ఆ విమానయాన సంస్థపై నగదు జరిమానా సహా అవసరమైన చర్యలను డీజీసీఏ తీసుకుంటుంది.

కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ వి.కె. సింగ్ (విశ్రాంత) ఈ రోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం అందించారు.

# బెల్ట్ షాపులు తొలగించాలి.. సీఎంకు జీవన్ రెడ్డి లేఖ



అమరావతి, డిసెంబర్ 14:అనుమతులు లేకుండా గ్రామాల్లో అక్రమంగా నిర్వహించబడుతున్న బెల్ట్ షాపులని తక్షణమే తొలగించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ అంశంపై ఆయన గురువారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండుసార్లు కేసీఆర్ ముఖ్యమంత్రి అయినా నియంతృత్వ ధోరణితో పాలన కొనసాగిందన్నారు. ఉద్యమ లక్షణాలని నీరు కార్చారన్నారు.

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన కొద్దిరోజుల్లోనే విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆరోగ్యశ్రీని కొనసాగింపు నిర్ణయం, మహిళలకు ఆర్థిక వెసులుబాటు విధంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించారన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్ షాపులు తక్షణమే తొలగించాలనడం హర్షణీయమన్నారు. ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి ఆదాయశాఖగా మారిందని, గత ప్రభుత్వం మద్యాన్ని అదాయ మార్గంగా ఎంచుకొని మద్యానికి బానిసగా చేసిందన్నారు. ప్రతి గ్రామంలో పదికి పైగా బెల్ట్ షాపులు ఉంటాయని, బెల్ట్ షాపులు మూసివేయడానికి తక్షణమే అదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రికి లేఖ వ్రాసినట్టు తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావు - చంద్రబాబు

అమరావతి, డిసెంబర్ 14:రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావడం కష్టమేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఇవాళ మీడియా సమావేశం నిర్వహించారు. మరి కొన్ని నెలల్లో ఏపీలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో, తన ఆలోచనలను వివరించారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో తాడేపల్లి ప్యాలెస్ లో ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఓడిపోతామని తెలిసి జగన్ హడావుడిగా చర్యలు మొదలుపెట్టాడని, 11 మంది ఇన్చార్జిలను ఇతర నియోజకవర్గాలకు మార్చేశాడని అన్నారు. ఒక చోట చెల్లని కాసు మరో చోట ఎలా చెల్లుతుందని చంద్రబాబు వ్యంగ్యం ప్రదర్శించారు. బీసీల జపం చేస్తున్న జగన్ కు నిజంగా వారిపై అంత ప్రేమే ఉంటే పులివెందుల టికెట్ బీసీలకు ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. ఇప్పటికిప్పుడు వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడిప్పుడే ప్రజలు తమ వ్యతిరేకతను బయట పెడుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి-మార్చిలో నోటిఫికేషన్ వస్తుంది ఆ తర్వాత ఏం జరుగుతుందో మీరే చూస్తారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఒక్కొక్కరు అడ్రస్ లేకుండా పోతారు డిపాజిట్లు కూడా గల్లంతవుతాయన్నారు.

"భరిస్తున్నారు కదా అని ప్రజలను ఈ విధంగా వేధించడం దుర్మార్గం, నీచం. ప్రజలు నీకు (జగన్) ఒక బాధ్యత అప్పగించారు. నువ్వు ప్రభుత్వానికి ఒక ధర్మకర్తలా వ్యవహరించాలి. ఎప్పుడైనా ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలకు మేలు జరగాలి. నేను అధికారంలో ఉన్నప్పుడు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నాం. దాని వల్ల అందరూ బాగుపడ్డారు. జగన్ వచ్చిన తర్వాత చేసిన పాపాలన్నీ అందరికీ శాపాలుగా మారాయి. ఒక కులం లేదు, ఒక మతం లేదు, ఒక పార్టీ లేదు అందరూ నాశనమైపోయే పరిస్థితి వచ్చింది. అందుకే రేపు జరిగే ఎన్నికలు ఒక చారిత్రాత్మక ఎన్నికలుగా నిలిచిపోతాయి. సైకో జగన్ వర్సెస్ 5 కోట్ల మంది ప్రజలు? జరగనున్నది ఇదే. అందరూ గమనించాలి? ఇది నా ఎలక్షన్ కాదు, లేకపోతే టీడీపీ ఎన్నికలు కాదు, టీడీపీ-జనసేన పొత్తు పెట్టుకున్నాయి కాబట్టి ఇది మా ఇద్దరి ఎన్నికలు అంతకన్నా కాదు. ప్రతి ఒక్కరి భవిష్యత్తు, మనందరి భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి ఈ ఎన్నికలు జరగబోతున్నాయి.

ఏవో విన్యాసాలు చేసి, నాటకాలు ఆడి ఇన్చార్జిలను మార్చేస్తే గెలుస్తామనుకుంటున్నారేమో అది జరగని పని. ఒక నియోజకవర్గంలో పాపాలు చేసిన వారిని మరో నియోజకవర్గానికి మార్చేస్తే గట్టెక్కుతామనుకుంటే అంతకంటే తప్పిదం మరొకటి ఉండదు. ప్రజలు అంతా గమనించాలని నేను కోరుతున్నా. ఇప్పటికే మీరు (ప్రజలు) గమనిస్తున్నారు. సరైన సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో మీకు తెలుసు. నేను కూడా మీ అందరి సహకారం కోరుతున్నా. ఎన్నివేల మందిపై కేసులు పెట్టారో, ఎన్ని వేల మంది జైలుకు వెళ్లారో మీరు చూశారు. ఇప్పటికీ కేసులు పెడుతూనే ఉన్నారు. ఏమీ తెలియని అమాయకులైన కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. బీటెక్ రవి అంశం అందరికీ తెలిసిందే. లోకేశ్ వచ్చాడన్న సమాచారంతో ఆయన కోసం వెళ్లడమే బీటెక్ రవి చేసిన నేరమా ఆ రోజున తనపై దాడి జరిగిందని ఓ ఎస్సై ఆరోపణ చేస్తే ఆయనకు ట్రీట్ మెంట్ చేసినట్టు సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్ నిజానికి ఆరోజున విధుల్లోనే లేడు. దెబ్బ తగలకపోయినా సదరు ఎస్సై దెబ్బతగిలిందని చెబితాడు విధుల్లో లేని డాక్టర్ సర్టిఫికెట్ ఇస్తాడు అందుకని బీటెక్ రవి జైలుకు పోవాలి ఎంత అరాచకం అండీ ఇది!

అందుకే చెబుతున్నా ఈసారి ఎన్నికల్లో గెలవాల్సింది పార్టీలు కాదు, అభ్యర్థులు కాదు రాష్ట్రం గెలవాలి, తెలుగుజాతి గెలవాలి. అందుకే వినూత్నంగా నేను మీ అందరి అభిప్రాయాలు తీసుకుంటా. అందరి అభిప్రాయాలు తీసుకుని ఏ నియోజకవర్గంలో ఏ అభ్యర్థిని నిలబెట్టాలో నిర్ణయించే బాధ్యత నేను తీసుకుంటాను. అందుకోసం వివిధ రకాల టెక్నాలజీలను కూడా వినియోగించుకుంటాను. అభ్యర్థుల ఎంపికలో నేను ఎలాంటి తప్పు చేయను నాకు సహకరించండి చాలు. అధికార పక్షం అభ్యర్థులకు తాడేపల్లి ఆమోదం కావాలి? మా పార్టీ అభ్యర్థులకు ప్రజామోదం ఉంటే చాలు. నేను అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తానన్నది ఒక నూతన విధానం. ఇది ఎలా అన్నది నేను ఎవరికీ చెప్పను. అభ్యర్థులకు సంబంధించిన సమాచారం నా వద్ద తప్ప మరెవరి వద్దా ఉండదు. అలాంటి సమాచారం బయటపెడితే లేనిపోని అపోహలు వస్తాయి. ఆ సమాచారం మేరకు ఏ అభ్యర్థిని ఎక్కడ బరిలో దింపాలో నిర్ణయం తీసుకుంటాను. అందుకోసం అందరినీ ఒప్పిస్తాను. అందుకే మళ్లీ చెబుతున్నాను మా పార్టీకే కాదు ఇతర పార్టీలకు కూడా చెబుతున్నా ఈ ఎన్నికలు చారిత్రాత్మకంగా నిలిచిపోతాయి. పార్టీలు, రాజకీయ కార్యకర్తలే కాదు ప్రజలు కూడా త్యాగం చేయాలి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి" అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.

# అడుగడుగునా యువనేతకు నీరాజనాలు

అనకాపల్లి డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర యలమంచిలికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని వీధులన్నీ టీడీపీ కార్యకర్తలతో కిటకిటలాడాయి. ప్రధాన రహదారి, రోడ్లకు ఇరువైపులా జనం బారులు తీరారు. అడుగడుగునా యువనేతకు నీరాజనాలు పడుతూ మహిళలు సంఘీభావం తెలిపారు. కాగా.. పన్నులపోటు, పెరిగిన ధరలతో బతుకుబండి లాగలేకపోతున్నామని మహిళల ఆవేదన వ్యక్తం చేస్తూ యువనేతకు తమగోడును వెలిబుచ్చారు. మరో 3నెలల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం పన్నులతోపాటు ధరలను అదుపుచేసి ఉపశమనం కలిగిస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే సింగరేణికి రక్షణ : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 14: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు తిరిగి ఇప్పించిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.

గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8వ ఇంక్లైన్‌లో టీబీజీకేఎస్ గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ సహకారంతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టిందన్నారు. ఏ జాతీయ సంఘం చేయని పనులు టీబీజీకేఎస్ చేసింది. కార్మికులకు బోనస్ ఇప్పించడంతో పాటు సంస్థను ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ తోనే సింగరేణి సంస్థకు రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు బాణం గుర్తుకు ఓటు వేసి టీబీజీకేఎస్‌ను గెలిపించాలన్నారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితులు ఉన్నారు.

# జీ20 సమ్మిట్ కోసం.. రూ.416 కోట్లు ఖర్చు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 సమ్మిట్ (ఉ20 ాబిఎఎతిబి) కోసం కేంద్ర ప్రభుత్వం రూ.416 కోట్లు ఖర్చు చేసింది. ఈ వివరాలను పార్లమెంట్‌కు గురువారం తెలిపింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, జీ20 వ్యయాలకు సంబంధించి పలు ప్రశ్నలను లేవనెత్తారు. కేంద్ర విదేశాంగ సహాయ మంత్రి వీ మురళీధరన్ రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 సమ్మిట్ నిర్వహణ కోసం రూ.1,310 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. అయితే ఈ ఏడాది డిసెంబర్ 11 నాటికి కేవలం రూ. 416.19 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పలు బిల్లుల ప్రాసెస్ ఇంకా జరుగుతోందని చెప్పారు.

కాగా, ఈ ఏడాది సెప్టెంబర్ 9, 10న ఢిల్లీలో ప్రపంచ నేతల సమ్మిట్‌తో సహా దేశవ్యాప్తంగా 60 ప్రదేశాలలో 200కు పైగా సమావేశాలకు ప్రధానంగా ఖర్చు చేసినట్లు కేంద్ర మంత్రి మురళీధరన్ తెలిపారు. సమావేశాల నిర్వహణకు అత్యధికంగా సుమారు రూ.161.05 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. హోటళ్లు, సమావేశ వేదికల కోసం సుమారు రూ.118 కోట్లు, రవాణా కోసం రూ.49.02 కోట్లు, ప్రత్యేక విమానాలకు రూ.7.36 కోట్లు, విజ్ఞాన భాగస్వాముల గ్రాంట్లకు రూ.3.42 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

మరోవైపు బ్రాండింగ్, పబ్లిసిటీ కోసం రూ.32.50 కోట్లు వ్యయం చేసినట్లు కేంద్ర మంత్రి వీ మురళీధరన్ తెలిపారు. ప్రొఫెషనల్ సర్వీసెస్ కోసం రూ.7 కోట్లు, స్థాపన ఖర్చుల కోసం రూ.2 కోట్లు, ఐటీ-వెబ్‌సైట్- సెక్యూరిటీ కోసం రూ.10.31 కోట్లు, ఇతర అవసరాలకు రూ.25.52 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. పలు వ్యయాలకు సంబంధించిన బిల్లులను ఇంకా ప్రాసెస్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# సోషల్ మీడియా వింగ్‌ను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలి : మంత్రి పొంగులేటి

హైదరాబాద్, డిసెంబర్ 14: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర వహించాలని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమాచార శాఖ పనితీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయడంలో సాంప్రదాయ ప్రచార మాధ్యమాలతోపాటు సోషల్ మీడియా వింగ్ ను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ మాస పత్రికను మరింత ప్రామాణికమైన పత్రికగా తీర్చిదిద్దడంతోపాటు ఈ పత్రికను రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, ప్రజా ప్రతినిధులకు, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో తేవాలన్నారు.

ఈ సందర్భంగా సమాచార శాఖలో వివిధ విభాగాల పనితీరును మంత్రి సమీక్షించారు.

ప్రింట్ మీడియా, అవుట్ డోర్ విభాగం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. జర్నలిస్టుల సంక్షేమం, క్షేత్ర స్థాయిలో ప్రచార నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. సమాచార శాఖ పనితీరును మెరుగు పర్చాలని అధికారులను ఆదేశించారు.

సమాచార శాఖ తోపాటు మీడియా అకాడమీ చేపట్టిన కార్యక్రమాలపై సమాచార కమిషనర్ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.

ఈ సమీక్షా సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జాయింట్ డైరెక్టర్లు జగన్, శ్రీనివాస్, వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్లు మధుసూధన్, హాష్మి, రాజా రెడ్డి, సురేష్ , చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ రాధా కిషన్, ప్రాంతీయ సమాచార ఇంజినీర్ జయరామ్ మూర్తి, రాములు, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ కుమారి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం : ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి



తాండూరు , డిసెంబర్ 14: ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని, శాసన సభ, మండలిలో బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలను తీసుకొచ్చానని గుర్తు చేశారు. పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం 17న నిర్వహించనున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజకు నియోజకవర్గంలోని అయ్యప్ప స్వాములు, భక్తులు, నేతలు, ప్రజలు అధిక సంఖ్యలో రావాలని కోరారు.

# పార్లమెంట్ భద్రతా వైఫల్యం : కేంద్ర హోంమంత్రి ప్రకటనకు విపక్షాల పట్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఇంటెలిజెన్స్ వైఫల్యమని, ఈ వ్యవహారంపై తక్షణమే హోంమంత్రి అమిత్ షా బదులివ్వాలని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ అన్నారు. ఈ అంశంపై అమిత్ షా ఓ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

తీవ్ర భద్రతా వైఫల్యం చోటుచేసుకోగా ఈ ఘటన నుంచి అమిత్ షా తప్పించుకోలేరని అన్నారు.

ఈ ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరారు.

ఢిల్లీ పోలీసులు, అన్ని భద్రతా సంస్థలు ఆయన కింద పనిచేస్తున్న క్రమంలో ఈ ఘటన నుంచి అమిత్ షా తప్పించుకోలేరని పేర్కొన్నారు.

ఇది కేంద్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వైఫల్యమని, ఈ ఘటనపై తాము నిష్పాక్షిక విచారణను కోరుతున్నామని చెప్పారు.

ఈ ఘటన వెనుక లోతైన కుట్ర ఉందని, కేంద్ర హోంమంత్రిని ఈ వ్యవహారం నుంచి విడిచిపెట్టలేరని అన్నారు.

అంతకుముందు పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై చర్చతో పాటు ఈ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రి ప్రకటనకు డిమాండ్ చేస్తూ లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ఠాగూర్ వాయిదా తీర్మానం ఇచ్చారు.

ఈ అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం లేదని ఎంపీలు ఆందోళన చెందుతున్నారని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పేర్కొన్నారు.

ఈ ఘటనపై హోంమంత్రి సభలోకి వచ్చి మాట్లాడాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు.







**ఆహ్వానం**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
మరియు పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో
జి. ఉమామహేశ్వర్ కథల సంపుటి
**నెమలీకలు-నెమరువేతలు**




**పరిచయ సభ**

అధ్యక్షులు
**డా. ఏనుగు నరసింహారెడ్డి**
ముఖ్య అతిథి
**సమ్మెట ఉమాదేవి**
విశిష్ట అతిథి
**మామిడి హరికృష్ణ**
గౌరవ అతిథి
**సుధాకర్ నీల్**
ఆత్మీయ అతిథులు
**కోడూరి విజయ్‌కుమార్**
**గుడిపాటి**

వేదిక: రవీంద్రభారతి మినీహాలు, హైదరాబాద్
తేదీ: ఆదివారం, 17 డిసెంబర్ 2023
ఉదయం 10.30 గంటలకు
అందరూ ఆహ్వానితులే

# ఐదు అంశాలతో.. ఐదు చోట్ల అగ్రనేతల సభలు : తులసీరెడ్డి



తిరుపతి, డిసెంబర్ 14:రాబోయే ఎన్నికల సన్నాహాలలో భాగంగా ఈ నెలాఖరులో కానీ, వచ్చేనెల మొదటి వారంలో కానీ సోనియా, రాహుల్, ప్రియాంక తదితరులతో రాష్ట్రంలోని ఐదు చోట్ల ఐదు ప్రత్యేక బహిరంగ సభలు నిర్వహించనున్నట్టు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సమన్వయ కర్త నర్రెడ్డి తులసీ రెడ్డి తెలిపారు. ఈరోజు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నిన్న జరిగిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. వరుసగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి, రాజమహేంద్రవరం, కడపలలో ఆ సభలు ఉంటాయన్నారు. విశాఖ ఉక్కు, రాజధాని, ప్రత్యేక హోదా, పోలవరం, కడప ఉక్కు అనే అయిదు ప్రాధాన్య అంశాలపైనే సభలు ఉంటాయన్నారు.

ఆ సభల్లో తమ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఆ సభల ద్వారా తమ పార్టీని గెలిపిస్తే ఏం సాధిస్తామో చెబుతామన్నారు. తాము ఇచ్చే ముఖ్య హామీలన్నీ కేంద్ర నిధులతో చేపట్టాల్సినవే కనుక రాష్ట్ర బడ్జెట్ నిధులతో నిమిత్తం ఉండదని అంటూ ఇవికాక గతంలో తాము అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని చెబుతామన్నారు. అన్ని అసెంబ్లీ, లోక్ సభ స్థానాల్లో పోటీ చేస్తామని చెబుతూ కలిసి వచ్చేవారి విషయంలో ఏం చేయాలో తమ అధినాయకత్వం చూసుకుంటుందన్నారు. పార్లమెంట్ లో నిన్న జరిగిన దాడికి బాధ్యత వహించి ప్రధాని, హోంశాఖ మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలను పట్టించుకోని జగన్ మోహన్ రెడ్డి వారి కన్నీటి వరదలో కొట్టుకుని పోవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ప్రమీలమ్మ, వెంకట నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన అంగన్వాడీ వర్కర్ల దీక్ష శిబిరంలో కూడా పాల్గొన్నారు

# తెలంగాణలో పంటల మార్పిడిని ప్రోత్సహించాం : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి, డిసెంబర్ 14: తెలంగాణలో పంటల మార్పిడిని ప్రోత్సహించాం. ఆయిల్ పామ్ సాగుతో అనేక లాభాలు ఉంటాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలం చిట్యాల సమీపంలో రైతు ముష్టి బాలీశ్వర్ ఐదెకరాల్లో సాగు చేసిన ఆయిల్ పామ్ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయిల్ పామ్‌ను వంటను ప్రోత్సహించిందన్నారు. జిల్లాలో దాదాపు 14 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. 2 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగుతో దేశంలోనే అగ్ర స్థానంలో తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతోనే రైతాంగానికి గిట్టుబాటు ధరలభిస్తుందన్నారు. ఆయిల్ పామ్‌లో అంతరపంటగా వేరుశెనగను వేసినప బాలీశ్వర్‌ను అభినందించారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్




రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందుతుని వివరాలు వెల్లడించిన పట్టణ సిఐ ఉపేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా సి.ఐ ఉపేందర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మర్రిపల్లికి చెందిన మడక నర్సయ్య ఏ చిరంజీవి అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభ మార్గములో డబ్బులు సంపాదించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేయవచ్చని దొంగతనాలకి పాల్పడుతున్నాడని తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్రనీలోని పలు జిల్లాలలో చాలా దొంగతనాలు చేసి పలు కేసులల్లో జైలు జీవితం కూడా గడపడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో 61 దొంగతనం కేసులు నమోదు కాగా, పలు కేసుల్లో జైలుకు వెళ్ళి వచ్చాడని, నర్సయ్య మీద పీడీ యాక్ట్ కేసు కూడా నమోదు చేసి, జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు. మడక నర్సయ్య జైలు నుంచి గత ఫిబ్రవరి నెలలో బయటకు వచ్చి మరల అక్టోబర్ నెలలో రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో తంగళ్ళపల్లి మండలంలోని రాల్లపేట గ్రామంలోని పెద్దమ్మ గుడిలో, ఆ తర్వాత నవంబర్ నెలలో కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతగట్టులోని ఎల్లమ్మ గుడిలో, ఆతర్వాత మహబూబ్ నగర్ లోని మెట్టుగడ్డ ఏరియాలో గల శ్రీ వేంకటేశ్వర గుడిలో దొంగతనాలు చేశాడని, అదేవిదంగా దాదాపు మూడు రోజుల క్రితం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దబోనాల బైపాస్ రోడ్డు ప్రక్కన గల చిన్న హోటల్ లో కూడా డబ్బులు దొంగతనం చేయగా బైరిగిని సురేష్ అనే వ్యక్తి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి సిఐ ఆధ్వర్యంలోని టీం నిందితుడిని గురువారం సిరిసిల్ల బైపాస్ రోడ్ లోని నర్సింగ్ కాలేజ్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. నాలుగు దొంగతనం కేసులలో నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరచడం జరిగిందని పట్టణ సిఐ ఉపేందర్ తెలిపారు.

# మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సచివాలయంలో గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన మంత్రులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రెవెన్యూ గృహ నిర్మాణాలు, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామి కండువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంతిరుపతి వెంకన్న లడ్డు ప్రసాదాలను మంత్రులకు అందజేశారు.

# కామారెడ్డి జిల్లాలో యువతి దారుణ హత్య.. గుర్తు పట్టకుండా దహనం చేసిన దుండగులు

సదాశివనగర్, డిసెంబర్ 14 : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూపంల్లి శివారులో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. సదాశివనగర్ సీఐ రామన్, ఎస్సై రాజు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 16 నుంచి 20 ఏండ్ల వయస్సు గల యువతి హత్యకు గురైంది.

యువతిని ఇక్కడే చంపారా? లేదా ఇతర ప్రాంతంతో చంపి ఇక్కడి తీసుకొచ్చి దహనం చేశారా అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కాళ్లు, చేతులు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే సింగరేణికి రక్షణ : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 14: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు తిరిగి ఇప్పించిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8వ ఇంక్లైన్‌లో టీబీజీకేఎస్ గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ సహకారంతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టిందన్నారు. ఏ జాతీయ సంఘం చేయని పనులు టీబీజీకేఎస్ చేసింది.

కార్మికులకు బోనస్ ఇప్పించడంతో పాటు సంస్థను ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ తోనే సింగరేణి సంస్థకు రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు బాణం గుర్తుకు ఓటు వేసి టీబీజీకేఎస్‌ను గెలిపించాలన్నారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో.. ఇద్దరు యువకులు దుర్మరణం..

అమరావతి, డిసెంబర్ 14: ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఇబ్రహీంపట్నం-జగదల్ పూర్ జాతీయ రహదారిపై ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం స్పిన్నింగ్ మిల్లు సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల గ్రామానికి చెందిన ఎం.చిరంజీవి (30) అదే గ్రామానికి చెందిన ఎమ్.రవి (25) గురువారం బైక్ పై తిరువూరు వైపు నుండి మైలవరం వైపు వస్తుండగా.. విజయవాడ వైపు నుండి భద్రాచలం వైపు వెళుతున్న తెలంగాణకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీకొనడంతో చిరంజీవి అక్కడికక్కడే మృతిచెందాడు.

కొన ఊపిరితో ఉన్న రవిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ ఆర్.అంకారావు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు, అలాగే శవాలకు శవ పంచనామా నిర్వహించిన అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు అందించనున్నట్లు ఎస్ఐ అంకారావు తెలిపారు.

# బీజేపీ కార్యకర్తపై దాడి.. నిందితుడి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయాలని కొత్త సీఎం ఆదేశం

భోపాల్, డిసెంబర్ 14: బీజేపీ కార్యకర్తపై జరిగిన దాడిపై కొత్త సీఎం సీరియస్‌గా స్పందించారు. బుల్డోజర్ తో నిందితుడి ఇంటిని కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ఆ ఇంటిని కూల్చివేశారు. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్త దేవేంద్ర ఠాకూర్‌పై ఫరూఖ్ రెయిన్ పదునైన ఆయుధంతో దాడి చేశాడు. ఈ దాడిలో దేవేంద్ర చెయ్యి తెగింది. ఈ కేసుకు సంబంధించి ఫరూఖ్ రెయిన్‌తోపాటు అస్లాం, షారుక్, బిలాల్, సమీర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.

కాగా, మధ్యప్రదేశ్ కొత్త సీఎం మోహన్ యాదవ్ ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించారు. బీజేపీ కార్యకర్త దేవేంద్ర ఠాకూర్‌పై దాడికి పాల్పడి చేతిని నరికిన నిందితుడు ఫరూఖ్ రెయిన్ ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అధికారులు గురువారం ఆ ఇంటిని కూల్చివేశారు. కొత్త సీఎం మోహన్ యాదవ్ ఈ మేరకు తొలి ఆదేశం ఇవ్వడం చర్చకు దారి తీసింది.

# ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా వినోద్.. 4,892 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం

హైదరాబాద్, డిసెంబర్ 14:తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా పెద్దపల్లి పట్టణానికి చెందిన మాదూరి వినోద్ కుమార్ గెలుపొందారు. ఫార్మసీ కౌన్సిల్ సభ్యుల కోసం నిర్వహించిన ఎన్నిక లో వినోద్ కుమార్ కు 6659 ఓట్లు రాగా సమీప అభ్యర్థికి 1767 ఓట్లు రావడంతో వినోద్ కుమార్ 4892 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.

ఎన్నికల అధికారి హరి చందన వినోద్ కు ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా గెలుపొందిన సర్టిఫికెట్ను అందజేశారు. వినోద్ కుమార్ గెలుపొందడం పట్ల పెద్దపల్లి జిల్లా ఫార్మసీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# యాదాద్రికి పెరిగిన భక్తుల రద్దీ.. స్వామివారి ఆదాయం రూ.46.65 లక్షలు

యాదగిరిగుట్ట, యాదాద్రి, డిసెంబర్ 14: 'శ్రీకర శుభకర ప్రణవ స్వరూపా శ్రీ యాదగిరి నారసింహా' స్వామిని దర్శించుకునేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి యాదాద్రికి తరలివస్తున్నారు. ఆలయంలో భక్తిశ్రద్దలతో పూజలుచేసిన అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గురువారం భక్తుల రాక వల్ల ఆలయానికి వివిధ రూపాల్లో రూ. 46,65,974 ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో తెలిపారు.

ప్రధాన బుకింగ్ ద్వారా రూ. 1,06000, కైంకర్యముల ద్వారా రూ. 800, సుప్రభాతం ద్వారా రూ. 6,100, బ్రేక్ దర్శనం ద్వారా రూ. 1,60,200, వ్రతాల ద్వారా రూ. 1,16,000 ఆదాయం వచ్చిందని వివరించారు. వాహన పూజల ద్వారా రూ. 6,100 , వ్రత కైంకర్యాల ద్వారా రూ. 1,200, వీఐపీ(ఎఫ్త) దర్శనం ద్వారా రూ. 1,20,000, ప్రచారశాఖ ద్వారా రూ. 50,400, పాతగుట్ట ద్వారా రూ. 32,320, కొండపైకి వాహనాల ప్రవేశం ద్వారా రూ. 3,00,000, యాదఋుషి నిలయం ద్వారా రూ. 62,874 వచ్చిందన్నారు.సువర్ణ పుష్పార్చన ద్వారా రూ. 90,800, శివాలయం ద్వారా రూ. 8000, పుష్కరిణీ ద్వారా రూ. 1,600, ప్రసాదవిక్రయం ద్వారా రూ. 11,20,900, శాశ్వత పూజల ద్వారా రూ. 10,000, కల్యాణ కట్ట ద్వారా రూ. 66,000, ఇతరముల ద్వారా రూ. 57,200, లీగల్ లిజస్ ద్వారా రూ. 23,28,572, అన్నదానం ద్వారా రూ. 20,908 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో వెల్లడించారు.

# ఉద్యమకారుడు కుమార్తెకు ఆర్థిక చేయూత

## -మానవత్వం చాటుకుంటున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులు

## - దళితరత్న గద్దల చంద్రయ్య

ఖమ్మం, డిసెంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): మాదిగ



రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమకారుడు, సామాజిక సేవా దృక్పథం కలిగిన మందుల ప్రభాకర్ మాదిగ ఇటీవల అనారోగ్యం కారణంగా పరమవదిస్తే ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతూ చదువుకుంటున్న ఆయన పెద్ద కుమార్తె మందుల మాధురికి ఖమ్మం ''జాంబవ వారసులం" గ్రూప్ సభ్యులు ఆర్థిక చేయూతతో ఆదుకోవడం అభినందనీయం.

గురువారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని అడవిమదులపల్లి గ్రామంలోని ఉద్యమకారుడు మందుల ప్రభాకర్ ఇంటికి జాంబవవా టరసులం గ్రూపు సభ్యులు వెళ్లి హర్యానాలోని గురుగ్రామ్ లో ఎస్ జి టి కళాశాలలో అనస్తీసియా మొదటి సంవత్సరం చదువుతున్న మందుల మాధురికి 28 వేల రూపాయలను దళిత రత్న గద్దల చంద్రయ్య, మదుపల్లి బాబు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా గద్దల చంద్రయ్య మాట్లాడుతూ.. జాంబవవారుసులం గ్రూపు సభ్యులు... పేదరికంలో ఉండి ఆర్థిక ఇబ్బందులతో ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉండి చదువుకుంటున్న ఎంతోమంది విద్యార్థులకు, అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కూడా అండగా ఉంటూ ఆర్థికసాయంతో ఆదుకుంటున్న గ్రూపు సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలిమేల రమేష్ బాబు, కోపూరి సుభాష్, పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, ఆరెంపుల అంబేద్కర్, కేదాస్ కిరణ్, మందుల ఉపేందర్, యడెల్లి వెంకట్ తదితరులున్నారు.

# ప్రజాభవన్‌లో భట్టి ప్రవేశం

## -సామాన్యులు ప్రజాభవన్ లో ప్రవేశించడమే ప్రజా పాలనకు నాంది: కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్



ఖమ్మం, డిసెంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రజా భవన్ లో నూతన గృహప్రవేశం, రాష్ట్ర సచివాలయంలో కొత్త చాంబర్ లోకి అడుగుపెట్టిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం కొరకు ప్రజా భవన్ ను కేటాయించిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున గృహప్రవేశం సందర్భంగా భట్టి విక్రమార్క మల్లు-నందిని మల్లు కుటుంబ సమేతంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. ఈ సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు అందజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆనాడు నిర్బంధానికి గురై ప్రగతి భవన్ ఎట్లా నిర్మించారో బయట నుండి కూడా చూడలేని పరిస్థితి నుండి సామాన్యుడు అతి సులువుగా జ్యోతి రావు పూలే ప్రజాభవన్లో ప్రవేశించి తమ సమస్యలపై గోడు వినిపించుకునే అవకాశాన్ని కల్పించింది కచ్చితంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే అని, ముందుముందు అనేక సవాళ్లను ఎదుర్కొని ఈ ప్రభుత్వం సంపూర్ణ విజయవంతం కావాలని కోరారు.

# ఉచిత బస్సు సౌకర్యంతో ఆటో కార్మికులకు ఇబ్బందులు

## -కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధి కల్పించాలి

## -ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): ఉచిత బస్సు సౌకర్యంతో ఆటో కార్మికులకు ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధి కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద కదారి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు సదుపాయంతో ఆటో కార్మికులకు ఉపాధి లేక ఆటో ఫైనాన్స్, ఇంటి అద్దె కట్టలేక ఎన్నో ఇబ్బందులు పడతున్నారని తెలిపారు. ఆటో కార్మికుల జీవనోపాధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. గత ప్రభుత్వాలు డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి కార్మికుల పొట్టలు కొట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్మికునికి జీవన ఉపాధి కింద నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎల్ల దేవరాజ్, పెంట మల్లయ్య, ఆటో యూనియన్ కార్మికులు హాజీ,ఖాదర్ లు ఉన్నారు.

# లాకప్ డెత్ విచారణ జరపండి.. బాధ్యులపై చర్యలు తీసుకోండి



నల్గొండ , డిసెంబర్ 14:నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ లాక్ అప్ డెత్ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ లు రాష్ట్ర డిజిపి రవి గుప్త ను కోరారు. గురువారం డిజిపి ని కలిసి సీనియర్ అధికారి చే పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# టీడీపీ ఓట్లు తొలగిస్తున్నారు.. వైసీపీపై సీఈసీకి ఫిర్యాదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం ఏంటంటే అధికారంలో ఉన్నవాళ్లే ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ మండిపడ్డారు. గురువారం మధ్యాహ్నం ఆయన టీడీపీ లోక్‌సభ ఎంపీలు గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడులతో కలిసి న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను కలిశారు. టీడీపీ సానుభూతిపరుల ఓట్లను వైసీపీ తొలగిస్తోందంటూ ఫిర్యాదు చేశారు. ఉన్న ఓట్లను తొలగించి అక్రమ ఓట్లను నమోదు చేస్తున్న వైనంపై ఫిర్యాదు జరపాలంటూ వినతిపత్రం సమర్పించారు.

ఎన్నికల కమిషనర్‌తో భేటీ అనంతరం రవీంద్ర కుమార్ మీడియాతో మాట్లాడారు. తాము ఫిర్యాదు చేయడానికి వస్తున్నామని తెలిసి తమ కంటే ముందే వచ్చి వైసీపీ ఎంపీలు ఫిర్యాదు చేశారని విమర్శించారు. తాము ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించకుండా రాష్ట్ర ఎన్నికల యంత్రాంగాన్ని ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు.

పది లక్షల దొంగ ఓట్లు ఉన్నాయన్న ఫిర్యాదుపై స్పందన లేదని, దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని కనకమేడల తెలిపారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com